


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
12 అక్టోబరు, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-

## మోడీ.. బోడీ.. ఈడీ..
# దేనికైనా రెడీ

**చావనైనా చస్తాం గానీ.. మీకు లొంగే సమస్యే లేదు**

**మీ వేట కుక్కలకు భయపడే ప్రసక్తే లేదు**

**శ్రీలంకలో అదానీకి విద్యుత్తు కాంట్రాక్టు సిఫారసు ఆరోపణపై జవాబేదీ మోదీ?**

**కోవర్ట్‌రెడ్డీ.. నీకు కాంట్రాక్ట్ ఎట్లా వచ్చింది.. సుప్రీం జడ్జితో విచారణకు సిద్ధమా?**

**18 వేల కోట్లు మునుగోడుకు ఇస్తారా?.. ఉప ఎన్నిక నుంచి తప్పుకుంటాం**

**మా గెలుపునకు ఫ్లోరైడ్ పరిష్కారం చాలు .. భగీరథతో వెయ్యి ఊర్లకు విముక్తి**

**ఉప ఎన్నిక ఒక యూనిట్ టెస్టే.. టీఆర్ఎస్వీ ఇంటింటికీ ప్రచారం చేయాలి**

**టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు పిలుపు**



హైదరాబాద్: చావనైనా చస్తాం కానీ మోదీకి లొంగే ప్రసక్తే లేదని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలకశాఖ మంత్రి కే తారకరామారావు అన్నారు. ఈడీలతో బెదిరిస్తే బెదిరే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణభవన్‌లో జరిగిన టీఆర్ఎస్వీ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతూ.. మునుగోడు ఎన్నిక ఒక కాంట్రాక్టర్ అహానికి, ఆ నియోజకవర్గ ప్రజల ఆత్మ గౌరవానికి మధ్య జరుగుతున్నదని తెలిపారు. 'బెదిరించి లోబర్చుకొంటున్నారు. బెదరకపోతే ఈడీని, బీడీని వేటకుక్కల మాదిరి ఉసిగొల్పి భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మోదీకి, ఇక్కడున్న బోడికి నేను చెప్తున్నా.. మీ ఈడీ మా వెంట్రుక కూడా పీకలేదు, ఏం చేసుకుంటావో చేసుకో పో. భయపడేటోడు ఎవ్వడూ లేడు.. మేం తెలంగాణ బిడ్డలం, ఆత్మగౌరవం గల బిడ్డలం, చావనైనా చస్తాం కానీ, మీకు మాత్రం లొంగిపోయే ప్రసక్తి లేదు' అని తేల్చి చెప్పారు. 'నరేంద్రమోదీ.. నీకు సిగ్గు, నీతి, నిజాయితీ, మానం, ఇజ్జత్ ఉంటే నీ మీద వచ్చిన ఆరోపణలకు జవాబు చెప్పు. శ్రీలంక ప్రభుత్వంలోని పెద్దలు, విద్యుత్తుశాఖ అధిపతి బహిరంగంగా మీ మీద ఆరోపణ చేశారు. అదానీకి రూ.6 వేల కోట్ల కాంట్రాక్టు ఇవ్వాలని నరేంద్రమోదీ మా రాజపక్స మీద ఒత్తిడి తెస్తున్నారని బహిరంగంగానే చెప్పారు. దాని మీద దేశ ప్రజలకు మీరు సంజాయిషీ ఇవ్వాలి, వాస్తవమా కాదా చెప్పాలి' అని మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ చేపట్టిన మిషన్ భగీరథ పూర్తి అయిన తరువాతనే దాన్ని కాపీ కొట్టి హర్ ఘర్ జల్ పెట్టిన మోదీ.. ఇప్పుడు 'హర్ ఘర్ మే, హర్ దిల్ మే, జహర్ భర్‌నే కోషిష్ కర్ రహేహై' అని మండిపడ్డారు. మోదీకి పోజులు కొట్టడం తప్ప ఏమీ రాదని ఎద్దేవాచేశారు. మిషన్ కాకతీయను చూసి అమృత్‌సరోవర్‌ను చేపట్టారని గుర్తుచేశారు. గుజరాత్‌కు కోకోనట్ బోర్డులు.. తెలంగాణకేమో గుండ్లు,

- మిగతా 2వ పేజీలో



## ధరణి పోర్టల్ ద్వారా రాష్ట్రంలో 18 లక్షల కోట్ల భూకుంభకోణం

**నిషేధిత భూముల జాబితాపై శ్వేత పత్రం విడుదల చేయాలి**

**ధరణి పోర్టల్ లో కెసిఆర్ ఫామ్ హౌస్ భూముల జాబితా ఎక్కడ?**

**భూకుంభ కోణంపై సిబిఐ విచారణ జరిపించాలి**

**గవర్నర్ ను కలిసి నివేదిస్తాం**

**మునుగోడు బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

( ఉప్పల వెంకటేష్, వార్తా మిర్రర్ ప్రతినిధి)

"ధరణి ద్వారా రాష్ట్రంలోని దాదాపు 18లక్షల ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూములు కేసీఆర్ చేతుల్లోకి వెళు ్తన్నాయని మునుగోడు బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ చుట్టూ ఎంతో విలువైన భూములు ఉన్నాయి. సామాన్యుల నుంచి వాటిని కాజేయాలని కుట్ర చేశారు. రూ.18లక్షల కోట్లతో దేశంలో అతిపెద్ద కుంభకోణం చేశారు. భారతదేశంలో ఇప్పటి వరకు ఇలాంటి స్కాం ఎక్కడా జరగలేదు. భూముల కుంభకోణంపై సీబీఐ విచారణ జరిపించాలి. కేసీఆర్, కేటీఆర్ కు కలిపి 60 ఎకరాల భూమి మాత్రమే ఉందని 2013లో కేసీఆర్ చెప్పారు. కానీ కేసీఆర్ ఫామ్ హౌస్ కు చెందిన 600 ఎకరాల వివరాలు ధరణి పోర్టల్ లేవు. ఆ భూములు ఎవరి పేరుమీద ఉన్నాయో తెలియట్లేదు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలి. ధరణి పోర్టల్ అవినీతిపై గవర్నర్ దృష్టికి తీసుకెళ్తాం" అని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో

- మిగతా 2వ పేజీలో



## పదెకరాల భూమిలేని నీకు వేల కోట్లు ఎక్కడివి? : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ఎవరు త్యాగం చేస్తే రాష్ట్రం వచ్చిందో తెలుసా?**

**నేను ఉద్యమం చేస్తున్నప్పుడు నువ్వు నిక్కరేసుకున్నవ్**

**మంత్రి పదవినే వదులుకున్న నన్ను కోవర్ట్ అంటవా?**

**కోమటిరెడ్డి అంటే నిజాయితీ.. కల్వకుంట్ల అంటే కమీషన్లని మండిపాటు**

హైదరాబాద్, వెలుగు: మంత్రి కేటీఆర్ ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతున్నారని, ఆయన తన స్థాయిని దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలని పీసీసీ స్టార్ క్యాంపెయినర్, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. "కేటీఆర్.. నీకు తెలంగాణ అంటే తెలుసా? ప్రత్యేక రాష్ట్రం ఎలా వచ్చిందో తెలుసా? ఎవరెవరు ప్రాణ త్యాగానికి సిద్ధపడితే, ఎందరు ప్రాణ త్యాగం చేస్తే వచ్చిందో తెలుసా?" అంటూ నిలదీశారు. కేటీఆర్ వాడే భాష ఏంది, పద్ధతి ఏందని ప్రశ్నించారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంగళవారం వెంకట్‌రెడ్డి స్పందించారు. "తెలంగాణ కోసం మొదట ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్న నాయకుడు ఎవరో కేటీఆర్‌కు తెలుసా? ఒకవేళ ఆయనకు తెలియకపోతే తెలంగాణలో చిన్న పిల్లాడిని అడిగినా కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి అని చెప్తడు" అని అన్నారు.

## ములాయం అమర్ రహే..



'నేతాజీ' అంత్యక్రియల్లో పాల్గొన్న సీఎం కేసీఆర్

**కుటుంబసభ్యులకు పరామర్శ.. అనంతరం యూపీ నుంచి ఢిల్లీకి భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆఫీస్ పరిశీలన**

హైదరాబాద్: ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకుడు ములాయంసింగ్ యాదవ్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ నివాళులర్పించారు. మంగళవారం ఉదయం ఉత్తరప్రదేశ్‌కు వెళ్లిన కేసీఆర్, ఇటావా జిల్లాలోని ములాయం స్వగ్రామ సైఫయిలో అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంతకుముందు ములాయం పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



2లో

**మునుగోడు బై పోల్ ప్రచారంలో ఎదురుపడ్డ రేవంత్, ప్రవీణ్**



## అవి మీ డబ్బులే.. తీసుకోండి

- కాంగ్రెస్ లేకుండా చేసేందుకు బీజేపీ, టీఆర్ఎస్ కుట్ర ..
- మోదీ, కేసీఆర్ స్థాయిలో చీకటి ఒప్పందం
- ఓటు మాత్రం కాంగ్రెస్ అభ్యర్థికి వేయండి
- మునుగోడు ఓటర్లకు జగ్గారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్: మునుగోడు ఉప ఎన్నిక కోసం బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు చెరో రూ.వంద కోట్ల చొప్పున సిద్ధం చేసుకుని ఉన్నాయని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి ఆరోపించారు.

2లో



## కిడ్నీ బాధితులకు 700 కోట్లు

**8 ఏండ్లలో తెలంగాణ ఖర్చు**

**డయాలసిస్ సెంటర్ల సంఖ్య 3 నుంచి 103కు పెంపు ఆరోగ్యశ్రీలో కిడ్నీ మార్పిడి**

**డయాలసిస్ బాధితులకు పింఛన్**

**కార్డులు పంపిణీ చేసిన హరీశ్**

హైదరాబాద్: గత ఎనిమిదేండ్లలో కిడ్నీ బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం దాదాపు రూ. 700 కోట్లు ఖర్చు చేసిందని వైద్యారోగ్యశాఖ

- మిగతా 2వ పేజీలో

విజయదశమి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

వార్త మిర్రర్ న్యూస్ ఛానల్

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జ్

919949222450

# ములాయం అమర్ రహే..

(మొదటి పేజీ తరువాయి)

ములాయం కుమారుడు, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్‌ను, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు.రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, టీఆర్ఎస్ ఎంపీలు బడుగుల లింగయ్య యాదవ్, సంతోష్‌కుమార్, ఎమ్మెల్సీ కవిత, టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రావుల శ్రవణ్‌కుమార్‌రెడ్డి తదితరులు కూడా ములాయంకు నివాళి అర్పించారు. ములాయం అంత్యక్రియల్లో పాల్గొన్న తర్వాత సీఎం కేసీఆర్, అక్కడి నుంచి నేరుగా ఢిల్లీకి వెళ్లారు. అక్కడ రెండు రోజులపాటు ఉండే అవకాశం ఉన్నది. జాతీయ పార్టీ భారత్ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేసిన తరువాత సీఎం కేసీఆర్ ఢిల్లీ వెళ్లటం ఇదే మొదటిసారి. ఢిల్లీ చేరుకొన్న తర్వాత బీఆర్ఎస్ కోసం సర్దార్ పటేల్ మార్గ్‌లో సిద్ధమవుతున్న కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలో చేయాల్సిన మార్పులపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. జోధ్‌పూర్ వంశీయుల బంగ్లాను బీఆర్ఎస్ కార్యాలయం కోసం లీజుకు తీసుకొన్న విషయం తెలిసిందే.

# కిడ్నీ బాధితులకు 700 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)



మంత్రి తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. కిడ్నీ బాధితులకు ఉచితంగా దయాలసిస్ సేవలు అందించడమే కాకుండా నెలకు రూ.2,016 పెన్షన్ అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. ఈ నెల నుంచి సుమారు 5 వేల మందికి పెన్షన్ల పంపిణీ మొదలైందని అన్నారు. మంగళవారం ఆయన హైదరాబాద్‌లోని వెంగళ్‌రావునగర్‌లో ఉన్న 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్'కార్యాలయంలో దయాలసిస్ బాధితులకు పెన్షన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 వేల మంది కిడ్నీ బాధితులు ఉంటే.. వారిలో 10 వేల మందికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా దయాలసిస్ సేవలు అందిస్తున్నామని వివరించారు. అర్హులైనవారు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం మూడు ఉచిత దయాలసిస్ కేంద్రాలు ఉండేవని, స్వరాష్ట్రంలో 103కు పెంచామని వివరించారు. ప్రస్తుతం 83 చోట్ల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని చెప్పారు. కిడ్నీ మార్పిడి అవసరమైనవారికి ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల విలువైన వైద్యం అందిస్తున్నామని వెల్లడించారు. జీవితకాలం ఉచితంగా మందులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో ఏటా 150 వరకు కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గాంధీ దవాఖానలో రూ.40 కోట్లతో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. లవణాలు అధికంగా ఉన్న భూగర్భ జలాలు తాగితే కిడ్నీ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదని, దీనిని మిషన్ భగీరథతో నివారిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో కుటుంబ, సంక్షేమశాఖ కమిషనర్ శ్వేతామహంతి, డీఎంఈ రమేశ్‌రెడ్డి, టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో విశాలాచ్చి, సీఎం ఓఎస్డీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ గెలుపుకై ప్రచారం నిర్వహిస్తున్నా కోరుట్ల ఎమ్మెల్యే

వార్త మిర్రర్, ప్రతినిధి, కోరుట్ల 11 : మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపూర్ మండలం పుట్టపాక గ్రామానికి ఇన్చార్జిగా ఎన్నికైన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు స్థానిక సర్పంచ్ భాస్కర్ తో కలిసి మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకై పుట్టపాకలో ఇంటింటికి తిరుగుతూ టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రతి ఒక్క ఓటు కారు గుర్తుకు పడేలా పుట్టపాక ప్రజలను చైతన్య పరిచారు ప్రజలందరూ కేసీఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, ఎంపీపీ మారు సాయి రెడ్డి,ఇబ్రహీంపట్నం ఎంపీపీ జగన్ రావు, మల్లాపూర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్, మల్లాపూర్ మాజీ జెడ్పిటిసి దేవా మల్లయ్య, ఇబ్రహీంపట్నం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దశరథ్ రెడ్డి , మరియు ఇతర సర్పంచులు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు టిఆర్ఎస్ పార్టీ,సిపిఎం సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తాటి చెట్టు పై నుండి పడ్డ నిరాశ్రయులకు 5 లక్షలు అందజేయాలి : అనంత శ్రీనివాస్ గౌడ్



మునుగోడు .వార్త మిర్రర్ : గీత కార్మిక వృత్తిని చేపట్టిన గౌడన్నల గోసను తీర్చాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అనంత శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ముఖ్య మంత్రి కెసి ఆర్,మంత్రులు కెటిఆర్, గుంటకండ్ల జగదీష్ రెడ్డి,తన్నీరు హరీష్ రావు లను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గీత కార్మిక వృత్తిదారుణికి సైకిల్ మోటార్లు ఇవ్వాలని, అర్హులైన వారికి పింఛన్లు అందజేయాలన్నారు. ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీద నుంచి పడ్డ నిరాశ్రయులకు 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం వెంటనే అందజేయాలనీ డిమాండ్ చేశారు.ప్రతి మండల కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్ ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేయాలన్నారు.

# ధరణి పోర్టల్ ద్వారా రాష్ట్రంలో 18 లక్షల కోట్ల భూకుంభకోణం



మాజీ మంత్రి ఈటల రాజేందర్, బిజెపి స్టీరింగ్ కమిటీ చైర్మన్ వివేక్ వెంకటస్వామి తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ . .. నిషేధిత జాబితాలోని భూములపై రాష్ట్ర సర్కారు శ్వేతపత్రం రిలీజ్ చేయాలని రాజగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. "ధరణి పోర్టల్ ను ఐఎల్ఎఫ్ఎస్ అనే ప్రైవేటు సంస్థ నిర్వహిస్తోందని, వాళ్ల చెప్పు చేతల్లో ధరణి పోర్టల్ నడుస్తోందని, భూములన్నీ వాళ్ల కంట్రోల్ లోనే ఉన్నాయన్నారు. ఇది రూ.18 లక్షల కోట్ల విలువైన స్కామ్ అని.. సామాన్యులకు, తెలంగాణ ప్రజలకు తెలవకుండా ఈ స్కాం చేస్తున్నారని రాజగోపాల్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీ చేతిలో ఉన్న భూములపై సీబీఐ దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై గవర్నర్ తమిళిసైకి వినతిపత్రం సమర్పిస్తామన్నారు. ఈవిషయాన్ని ప్రధానమంత్రి, కేంద్ర హోం మంత్రి, కేంద్ర దర్యాప్తు సంస్థల దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. "కేసీఆర్ 2013లో తనకు 60 ఎకరాలు ఉన్నట్లు చెప్పారు.. కానీ ప్రస్తుతం ఫామ్ హౌస్ సహా దాదాపు 600 ఎకరాలు కేసీఆర్ బినామీల పేరిట ఉన్నాయని ఆ 600ఎకరాలు ధరణి పోర్టల్లో లేవని అన్నారు. కేటీఆర్ కు జన్వాడలో ఫామ్ హౌస్ ఎక్కడిది ? వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చినయ్ అనేది కేంద్ర ప్రభుత్వ సంస్థలు బయటికి తీసుకొస్తయని.. వాళ్లు జైలుకు పోక తప్పదన్నారు. టీఆర్ఎస్కు చెందిన 86 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు వచ్చి మునుగోడులో ధన ప్రవాహం చేస్తున్నారని రాజగోపాల్ రెడ్డి అన్నారు. కాషాయ కండువా కప్పుకున్న వాళ్లను బెదిరిస్తున్నరని.. ఇది ధర్మ యుద్ధం.. మునుగోడు ప్రజలకు కేసీఆర్ కుటుంబానికి మధ్య ఈ యుద్ధం జరుగుతోందని ఆన్నారు. 2009 నుంచి ఇప్పటివరకు తాను అధికారంలో లేకున్నా అసెంబ్లీలో, బయట ప్రజల కోసం పొట్లాడిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంట్రాక్టుల కోసం అమ్ముడు పోయానని తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవన్నీ నిరాధార ఆరోపణలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు సీమాంధ్ర పెట్టుబడిదారులకు అప్పనంగా కేసీఆర్ సర్కారు లక్షల కోట్ల కాంట్రాక్టులు ఇచ్చిందని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద జరిగిన దోపిడీ బయటికి రావాల్సిన అవసరం ఉందన్నారు. వేల కోట్లు ఖర్చు పెట్టినా మునుగోడు ప్రజలు టీఆర్ఎస్ కు బుద్ధి చెప్పి తీరుతారని వ్యాఖ్యానించారు.

# మోడీ.. బోడీ.. ఈడీ.. దేనికెనా రెడీ

(మొదటి పేజీ తరువాయి)

బోడిగుండ్లు, అరగుండ్లు ఇస్తున్నారని ధ్వజమెత్తారు.

### 18 వేల కోట్లు ఇస్తే మీకే సీటు

మునుగోడు ఉపఎన్నిక ఒక కాంట్రాక్టర్ అహంకారం వల్లనే వచ్చిందని మంత్రి కేటీఆర్ చెప్పారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి రూ.18 వేల కోట్ల కాంట్రాక్టును కట్టబెట్టి.. ఆయన ద్వారా రూ.500 కోట్లు ఖర్చు పెట్టించైనా సరే.. మునుగోడు ఓటర్లను అంగడి సరుకులా కొంటామనే నరేంద్రమోదీ అహంకారానికి, మునుగోడు ప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న ఎన్నిక ఇది అని అన్నారు. జిల్లా అభివృద్ధికి, మునుగోడు అభివృద్ధి కోసం రూ.18 వేల కోట్లు కేంద్రం నిధులు ఇస్తే టీఆర్ఎస్ ఉప ఎన్నిక బరినుంచి తప్పుకొంటుందన్న మంత్రి జగదీశ్‌రెడ్డి ఇచ్చిన మాటకు పార్టీ వరింగ్ ప్రెసిడెంట్‌గా కట్టుబడి ఉంటానని సవాల్ విసిరారు. మునుగోడు ఉప ఎన్నిక ప్రీ ఫైనల్ కూడా కాదని, అంతకుముందు జరిగే యూనిట్ టెస్ట్ లాంటిదని పోల్చారు. 'రాజగోపాల్‌రెడ్డిని ఒక్కటే అడుగుతున్న.. నీకు చిత్తశుద్ధి ఉంటే.. నీకు కాంట్రాక్టు దక్కిన వైనంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి. బండి సంజయ్ గుండు మీద ప్రమాణం చేయి. యాదగిరిగుట్ట ఆలయంలో మోదీ మీద ప్రమాణం చేసి, తప్పు చేయలేదని ప్రమాణం చేయి' అంటూ సవాల్ విసిరారు.

### ఫ్లోరోసిస్ సమస్యకు పరిష్కారం

మిషన్ భగీరథ ద్వారా మునుగోడులోని గ్రామాలు సహా మొత్తం వెయ్యి గ్రామాలనుంచి ఫ్లోరైడ్ భూతాన్ని తరిమేశారని మంత్రి కేటీఆర్ చెప్పారు. మునుగోడులో టీఆర్ఎస్ గెలవడానికి ఒక్క ఫ్లోరైడ్ సమస్య పరిష్కారమైందన్న అంశం చాలని తెలిపారు. మునుగోడుకు సాగునీరు అందించడానికి రెండు రిజర్వాయర్లు నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి అతి పెద్ద పారిశ్రామికవాడను దండుమల్కాపురంలో 580 ఎకరాల్లో నిర్మించామని పేర్కొన్నారు. అక్కడే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటుచేశామని.. ఒకేసారి మూ డునాలుగు వేల మందికి శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇందులో మునుగోడు యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. తెలంగాణలో రైతుబంధు అత్యధికంగా ఇస్తున్న నియోజకవర్గం మునుగోడు అని.. ఇక్కడ 59 వేల మంది రైతులకు పెట్టుబడి సాయం అందుతున్నదని



తెలిపారు. జాతీయస్థాయిలో చండూ రు మున్సిపాలిటీకి అవార్డు లభించిన విషయాన్ని గుర్తుచేశారు. దేశంలో 20 అత్యుత్తమ గ్రామ పంచాయతీలలో 19 మనవే ఉన్నాయని చెప్పారు. మునుగోడు నియోజకవర్గంలో 40 వేల మందికి ఆసరా పింఛన్లు, 1,100 మందికి రైతు బీమా అందిందని వెల్లడించారు. 'ఇక్కడికి గుజరాతీ వచ్చి రాజకీయం చేయవచ్చు. ఎవరెవరో వచ్చి రాజకీయం చేయవచ్చు. కానీ తెలంగాణ వాళ్లు బయటకు పోయి రాజకీయం చేయవద్దా?' అని మంత్రి కేటీఆర్ నిలదీశారు.

### ప్రత్యర్థులు బఫూన్లు

గతంలో రాజకీయ ప్రత్యర్థులు మంచివారు ఉండేవారని, వారిని మాట అనాలన్నా వారికి ఒక స్థాయి ఉండేదని.. మాట పడ్డా ఓ పద్ధతిగా ఉండేదని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రత్యర్థులు వట్టి బఫూన్లుగా మారారని బండి సంజయ్‌ని ఉద్దేశించి ఏద్దేవా చేశారు. 'కొట్లాట చాతకాదు, మాట్లాడ చాతకాదు, తెలంగాణకు రూపాయి తెచ్చే తెలివి లేదు. సొంత పార్లమెంట్ నియోజకవర్గంలోనే ఆరపైసా పనిచేసిన పాపాన పోలేదు. కేసీఆర్ క్షుద్ర పూజలు చేస్తున్నరంట ఈ బిత్తిరోడు చెప్పితే ఫర్వాలేదు. కానీ, ఆమెకు (నిర్మలాసీతారామన్) ఏమైంది, ఆమె నిర్మలమైన మనిషిలాగ ఉండే.. ఆమె కూడా ఆగమైంది' అని మంత్రి కేటీఆర్ అన్నారు.

# నిన్నటి వరకు దూరం పెట్టారు... ఇప్పుడేమో దగ్గరకు తీస్తున్నారు!

**అధికార పార్టీ నేతల తీరుపై మాజీ ఎమ్మెల్సీ వర్గం అసహనం**

**నిన్న మొన్నటి వరకు తమను అంటరానివారుగా చూశారని ఆవేదన**

**ఇప్పుడు వచ్చి కలిసి పని చేయమంటే ఎలా చేస్తామంటూ నిలదీత**



వార్త మిర్రర్ నిఘా ప్రతినిధి : నిన్న మొన్నటి వరకు జరిగిన పార్టీ కార్యక్రమాలకు, ప్రచార సభలకు తమను కనీసం ఆహ్వానించడానికి కూడా ఇష్టపడని మాజీ ఎమ్మెల్యే వర్గం, బాధ్యులుగా వ్యవహరించిన ఉమ్మడి జిల్లాలోని ఇతర నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు... ఇప్పుడు సడన్ గా వచ్చి కలిసి పని చేయాలని చెప్పడం పట్ల మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ వర్గీయులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జరిగిన వనభోజనాల సభకు సైతం మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్ ను దూరం పెట్టి అవమానించిన తీరును వారు ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు. అలాగే పార్టీ కార్యక్రమాలకు దేనికి కూడా కర్నే ప్రభాకర్ వర్గీయులను ఆహ్వానించకపోవడమే కాకుండా, తాము పార్టీలో క్రియాశీలక కార్యకర్తలుగా కొనసాగుతున్నప్పటికీ, తమని అంటరాని వారిగా చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ నాయకత్వం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన తర్వాత, ఇప్పుడు వచ్చి తమను కలిసి పనిచేయాలని ఆహ్వానించడం అర్థరహితమని మండిపడుతున్నారు. ఇదే విషయాన్ని వారు కర్నె ప్రభాకర్ సమక్షంలోనే వారికి తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. అయితే కర్నే ప్రభాకర్ జోక్యం చేసుకొని, పార్టీ ఆదేశాల మేరకు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని దిశా నిర్దేశం చేసినట్లు సమాచారం. అయినా, తమను ఆహ్వానించకుండా గతంలో అవమానించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వారికి కలిసి పని చేయలేమని పలువురు కర్నె ప్రభాకర్ వర్గీయులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అయితే తమ నాయకుడు చెప్పినట్లుగా, పార్టీ కోసం పనిచేయాలని ఉన్నా... పని చేసి లాభమేమిటని తమలో తానే వారు ప్రశ్నించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక కర్నె ప్రభాకర్ వర్గానికి చెందిన ఒకరిద్దరు నాయకులు సైతం, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వర్గంతో కలిసిపోయి తమకు సరైన సమాచారాన్ని ఇవ్వకుండా తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని కర్నె ప్రభాకర్ దృష్టికి సైతం తీసుకువెళ్లగా, అన్ని విషయాలను తర్వాత చర్చించుకుందాం అని... ఇప్పుడైతే పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు పని చేయాలని... కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచడానికి ఈ ఉప ఎన్నిక గెలుపు ఎంతో అనివార్యమని కార్యకర్తలకు తేల్చి చెప్పినట్లుగా తెలుస్తోంది.

# అవి మీ డబ్బులే.. తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఆ రెండు పార్టీలు దాగుడు మూతలాడుతున్నాయని, కాంగ్రెస్ పార్టీని లేకుండా చేసేందుకు కుట్ర చేస్తున్నాయన్నారు. ఈ చీకటి ఒప్పందం ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ స్థాయిల్లో జరిగిందని ఆరోపించారు. గాంధీభవన్‌లో మంగళవారం మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడారు. "రాష్ట్ర ఎన్నికల కమిషన్ కేసీఆర్ చేతిలో ఉంటే.. కేంద్ర ఎన్నికల కమిషన్ మోదీ చేతిలో ఉంది. దీనిపై మేం ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోరు. కాబట్టి.. టీఆర్ఎస్, బీజేపీ వాళ్లు ఇచ్చే డబ్బులు తీసుకోండి. ఓటు మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతికే వేసి గెలిపించండి. డబ్బులు పంచినంత మాత్రాన ఓట్లు వేయరన్న సంకేతాన్ని ఇవ్వండి" అంటూ మునుగోడు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. చండూరులో కాంగ్రెస్ కార్యాలయాన్ని తగలబెట్టడం వెనుక టీఆర్ఎస్, బీజేపీలు ఉన్నాయని ఆరోపించారు. పోలీసుల మద్ద తు లేకుండా ఈ దాడులు జరిగే పని కాదని, డీజీపీ ఈ విషయంలో మౌనంగా ఉన్నారన్నారు. ఈ దాడుల వెనుక మద్దతుగా ఉన్న పోలీసులను వదిలేది లేదని ఆయన హెచ్చరించారు. నెహ్రూతో కలిసి పనిచేసిన చరిత్ర పాల్వాయిదితొలి ప్రధాని నెహ్రూతో కలిసి పని చేసిన చరిత్ర పాల్వాయి గోవర్ధన్‌రెడ్డిది అన్నారు. ఆయన యూత్ కాంగ్రెస్ స్థాయి నుంచీ కాంగ్రెస్‌లోనే కొనసాగారని తెలిపారు. మునుగోడు నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. 1961 నుంచి 1963 వరకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 1963 నుంచి 1967 వరకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షునిగానూ పని చేశారని పేర్కొన్నారు. కమ్యూనిస్టుల కంచుకోట అయిన మునుగోడులో కాంగ్రెస్ తరఫున 1967 ఎన్నికల్లో గెలిచిన గోవర్ధన్‌రెడ్డి.. అప్పట్లో సంచలనం సృష్టించారన్నారు. 1967 నుంచి 1985 వరకు, ఆ తర్వాత 1999 నుంచి 2004 వరకు ఆ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పనిచేశారన్నారు. భవనం వెంకట్రామ్, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి క్యాబినెట్లలోనూ పని చేశారని, ఒకసారి ఎమ్మెల్సీగాను, రాజ్యసభ సభ్యునిగానూ పనిచేశారని చెప్పారు. 2017లో ఆయన గుండెపోటుతో చనిపోయారన్నారు. ఏ విషయంలోనైనా ముక్కుసూటిగా ఉండేవారని, పార్టీ అంతర్గత విషయాల్లోనూ తన అభిప్రాయాలను కుండబద్దలు కొట్టినట్లు చెప్పేవారని పేర్కొన్నారు. ఆయన కుమార్తె స్రవంతి 1999 అసెంబ్లీ ఎన్నికల్లో తండ్రి తరఫున మునుగోడులో ప్రచారం చేశారని, తండ్రి మరణానంతరం ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. అతి చిన్న వయసులోనే ఏఐసీసీ సభ్యురాలిగానూ పనిచేశారన్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు సీటు పొత్తుల్లో భాగంగా సీపీఐకి కేటాయించడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 27,441 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచారని ఆయన గుర్తు చేశారు.

## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు తథ్యం

### టిఆర్ఎస్ నారాయణపూర్ మండల ప్రచార కమిటీ పొట్ట జనార్దన్



రంగారెడ్డి అర్బన్ వార్త మిర్రర్11 అక్టోబర్ : టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు తథ్యమని టిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి పొట్ట జనార్ధన్ ధీమా వ్యక్తం చేశారు, ప్రభాకర్ రెడ్డికి ఎమ్మెల్యే పదవి ఉన్నా లేకపోయినా ఆయన ప్రజల మధ్యలో ఉంటారని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని పదవి ఉన్నా లేకపోయినా ఆయన ఎల్లప్పటికీ ప్రజల మనిషేనని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి పథకాలే ఆయన గెలుపుకు నిదర్శనం అని అన్నారు. ప్రభాకర్ రెడ్డి 2 లక్షల మెజార్టీ తో గెలవడం ఖాయమని అన్నారు



## బిజెపిలో చేరిన పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

రంగారెడ్డి.. హస్తినాపురం వార్త మిర్రర్ మెదక్ జిల్లా నర్సాపూర్ లో జరిగే బహిరంగ సభకు కేంద్ర మంత్రి భూపెందర్ యాదవ్ భహిరంగ సభలో భాగంగా పరకాల మాజీ ఎమ్మెల్యే తెలంగాణ ఉద్యమకారుడు . మొలుగూరి బిక్షపతి బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ సిరంగీ సంతోష్ కుమార్ సమక్షంలో బిజెపిలో చేరారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పరకాల నియోజికవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మునుగోడులో టిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం: గుర్రం సత్యం



రంగారెడ్డి...హస్తినాపురం వార్త మిర్రర్ మునుగోడు లో జరిగే ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని మునుగోడు మండలంలోని రావి గూడెం సర్పంచ్ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గుర్రం సత్యం ధీమా వ్యక్తం చేశారు సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆసరా పింఛన్లు దళిత బంధం మిషన్ భగీరథ రైతుబంధు తదితర సంక్షేమ పథకాలు మునుగోడు టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థి విజయం ద్వారానే మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు



## ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

### కేఎన్ఆర్ యువసేన మెకానిక్ బాబా

అమంగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 11 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మండలం నుచ్చుగుట్ట తాండకు చెందిన నేనావత్ నర్సింహ నాయక్ భార్య నిర్మల గతకొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందింది. నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన ఆమెకు ప్రభుత్వం ద్వారా వైద్య ఖర్చులు ఇప్పించేలా చూడాలని మహబూబ్ నగర్ శాసనమండలి సభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి ని ఆశ్రయించగా స్పందించిన ఆయన వెంటనే.నిర్మలతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరకాస్తు చేయించారు. ఈ మేరకు. నిర్మలకి ప్రభుత్వం ద్వారా మంజూరైన 14.00%వా% రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును కెఎన్ఆర్ సేవాదళం అధ్యక్షులుగా నేను ఆమనగల్లు లో బాధిత కుటుంబీకులకు అందజేయడం జరిగింది తమ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వైద్య ఖర్చులు మంజూరు చేయించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కి నిర్మల కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు



## పేద ప్రజలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే గుర్కజైపాల్ యాదవ్

### పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే

మాడుగుల వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 11 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం కొలుకులపల్లి గ్రామం లో చిలక రాజు వెంకయ్య అనారోగ్యంతో పరమపదించినారు వారి మృతి పట్ల నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులకు 5000/రూపాయలు ఆర్థిక సహాయం చేసిన జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శంకర్ నాయక్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి టిఆర్ఎస్ జిల్లా నాయకులు బట్టు ధర్మారెడ్డి 2000/రూపాయలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కొలుకులపల్లి మాజీ సర్పంచ్ చిలకరాజ్ జంగయ్య టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బట్టు భూపతిరెడ్డి మట్ట పండు చిలక రాజు కృష్ణ పుప్పాల నారాయణ పడాల జంగయ్య సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# కూసుకుంట్ల గెలుపుకు పైల శేఖర్‌రెడ్డి బృందం ఇంటింటి ప్రచారం

### భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో జై కేసారం గ్రామంలో పైళ్ళ శేఖర్ రెడ్డి గారి ఆదేశానుసారం. టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తు గెలుపుకు గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేస్తున్న ఇన్చార్జి భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ గారి ఆధ్వర్యంలో ప్రచారంలో పాల్గొన్న జడ్పిటిసి బీరు మల్లయ్య పిఏసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి చందుపట్ల మాజీ చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్ సిఎస్ వైస్ చైర్మన్ మహేందర్ నాయక్ సర్పంచులు బక్క కవిత రాఘవేందర్ రెడ్డి మల్లికార్జున్ మద్ది బుచ్చిరెడ్డి గొల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ పుట్ట వీరేష్ శెట్టి బాలయ్య తెరాస యూత్ అధ్యక్షులు నాగేందర్ బాబు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం



### జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్

కర్తాల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 11 : కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, గ్రామీణాభివృద్ధి అభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 15,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మైసిగండి గ్రామంలో గత కొన్ని రోజుల క్రింద వివిధ కారణాలతో సుశీల, లచ్చ, గోపాల్ మరణించారు విషయం తెలుసుకున్న జడ్పీటీసీ ఈరోజు మైసిగండి గ్రామానికి చేరుకొని స్థానిక సర్పంచ్ తులసి రామ్ నాయక్ తో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కో మృతుడి కుటుంబానికి 5000 చొప్పున 15000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, డైరెక్టర్ లాయక్ అలీ వినోద్ వార్డు సభ్యులు పత్తి శంకర్ నాయకులు సోమ్లా రాము తదితరులు పాల్గొన్నారు

## మునుగోడులో నూతన బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 11 : మునుగోడు ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణ రెడ్డి మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికలో భాగంగా తమ అప్పగించిన రేవల్లి మరియు తుమ్మలపల్లి గ్రామ పంచాయతీల్లో భారత రాష్ట్ర సమితి నూతన కార్యాలయాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల, గ్రామ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు ఎమ్మెల్సీ వెంట వచ్చిన కల్వకుర్తి నియోజకవర్గ వివిధ మండలాల ముఖ్య నాయకులు మరియు యువనాయకులు హాజర్కెనారు. తదుపరి కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు



# అంతర్జాతీయ బాలికల దినోత్సవం శుభాకాంక్షలు

## ఆడపిల్లని పుట్టనిద్దాం మరో సృష్టికి జీవం పోదాం

### బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 11 : కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలకు అమ్మలకు అక్కలకు చెల్లెళ్లకు అంతర్జాతీయ బాలికల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు మహిళలకు ప్రత్యేక స్థానం వుంటుంది.నవమాసాలు మోసి కని పెంచే అమ్మలా,ధనంలో లక్ష్మీదేవిలా,చదువుల తల్లి సరస్వతిగా,ధైర్యానికి దుర్గాదేవిలా,ఆకలి తీర్చే అన్నపూర్ణాదేవిగా చివరకు మనం చనిపోయిన తర్వాత కూడా అందరినీ సమానంగా తనలో దాచుకొనే భూమాతగా ఇలా ప్రతి అడుగడుగునా మహిళకు ప్రాధాన్యత వుంటుంది నేటి ఆడపిల్లలే రేపు మహిళలు అలాంటి ఆడపిల్లలను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, ఎదగనిద్దాం, చదువనిద్దాం రేపటి సమాజంలో ఉన్నతమైన స్థానాలలో వుండనిద్దాం ఆడ మగ అనే అసమానతలను తొలగిద్దాం ఇంత ఆధునిక సమాజంలో కూడా ఇంకా కొంత వివక్షతకు గురవుతూనే వున్నాము ఈరోజు ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందంజలో వున్నారు వారికి మనం చేయగలిగింది కాస్తంత ధైర్యాన్ని ఇచ్చి చేయూతను అందించగలిగితే చాలు ఎంత ఆధునికత వచ్చినా గర్భం లేకుండా బిడ్డకు జన్మనివ్వలేము కదా ఈరోజు బృరీణహత్యలతో ఆడపిల్లలను వద్దనుకుంటే రేపటి సమాజం అమ్మ లేని అనాథ అవుతుంది కాబట్టి ఆడపిల్లలను పుట్టనిద్దాం రేపటి తరంవారికి బంగారు బాటలు వేద్దాం

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం శెట్టి పల్లి సర్పంచ్ గోదాదేవి ఎగిరిశెట్టి సత్యం

శెట్టి పల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 11 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలం శెట్టిపల్లి గ్రామంలో చిక్కొండ శ్రీరాములు అతి చిన్న వయసులో అకాల మరణం చెందారు.గ్రామ సర్పంచ్ గోదాదేవిసత్యం వారి కుటుంబ సభ్యులకు శ్రీరాములు భార్య చిక్కొండ నీలమ్మ, తల్లిదండ్రులు చిక్కొండ జంగమ్మ,మల్లయ్య 5000 రూపాయలు ఆర్థికసాయం అందించారు సర్పంచ్ అందుబాటులో లేనందున ఈ యొక్క నగదును ఉప సర్పంచ్ టి.వెంకటయ్య ద్వారా శ్రీరాములు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ చిక్కొండ సాయిలు, చిక్కొండ యాదయ్య, మేస్త్రి యాదయ్య, కొప్పుల మహేష్,ఎస్. వెంకటయ్య, బోగరాజు లక్ష్మయ్య తదితరులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది





## మునుగోడు ధర్మ యుద్ధంలో రాజగోపాల్ రెడ్డిని మునుగోడు ప్రజలు ఆశీర్వదిస్తారు

### మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా మునుగోడు ఉప ఎన్నికలో రాజగోపాల్ రెడ్డి గెలుపును ఎవ్వరూ ఆపలేరు అని అన్నారు బూడిద బిక్షమయ్య గౌడ్ .నిజమైన ప్రజా నాయకులు రాజగోపాల్ రెడ్డి .జరుగుతున్న ధర్మ యుద్ధం లో ప్రజలు భారీ మెజారిటీ గెలుపుతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మునుగోడు ప్రజలు ఆశీర్వదిస్తారు అని అన్నారు మునుగోడుబిఆత్మగౌరవ ధర్మ యుద్ధంలో బిజెపి గెలుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండలి చైర్మన్ స్వామి గౌడ్ బిజెపి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## బాలికలను చదివిద్దాం ఎదగనిద్దాం సమాజంలో వారిని గౌరవిద్దాం

### స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా స్ఫూర్తి మహిళ కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ బాలికల పట్ల వివక్షతను హింసను బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించేందుకు ఈ బాలికల దినోత్సవ ప్రాముఖ్యతని అన్నారు రాపర్తి సురేష్ గౌడ్ అనగారిన బాలికల హక్కుల తరఫున గొంతు కావాలన్నదే మా యొక్క ఉద్దేశం. బాలికల ఆరోగ్యం విద్యా సమాన అవకాశాలు లింగ ఆధారిత వివక్ష బాలికలపై హింస లేని సమాజం నిర్మాణం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని విజ్ఞప్తి చేశారు ఇది మన సమ హక్కులు మన భవిష్యత్తు బాలికలు తమ లక్ష్యాలను చేరుకోవడానికి దృష్టి సాదించాలని సురేష్ గౌడ్ పేర్కొన్నారు



## దివంగత నేతకు పలువురి నివాళులు

మిర్యాలగూడ వార్తమిర్రర్ : నల్గొండ జిల్లా చలకుర్తి మాజీ శాసనసభ్యులు గుండేబోయిన రామ్మూర్తి యాదవ్ గారి మూడవ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పలువురు నాయకులు నిడమనూరు మండలం వేంపాడు గ్రామం వద్ద గల ఆయన విగ్రహానికి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి,నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శాసనసభ్యుడిగా ఉన్న కాలంలో ముఖ్యంగా బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేసేవాడని నిరాడంబరంగా జీవనం కొనసాగిస్తూ అందరితో కలిసిపోయే వాడని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగిలి రామలింగయ్య యాదవ్, టిడిపి రాష్ట్ర నాయకులు బంటు వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ నాయకులు గుడిపాటి సైదులు బాబు, వెంకటేశ్వర్లు యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పట్ల ఇంత వివక్ష ప్రధానమంత్రి మోడీపై ఫైర్ అయినా కప్పాటి పాండురంగారెడ్డి



రంగారెడ్డి.. హస్తినాపురం వార్త మిర్రర్ : సొంత రాష్ట్రానికి ప్రధాని మోదీ ఆర్నెళ్లలో 80,000 కోట్ల ప్రాజెక్టుల తాయిలాలు ప్రకటించడం పట్ల రాష్ట్ర బీజేపీ నాయకులు తెలంగాణ ప్రజలకు మరియు ఎన్నికలు జరుగుతున్న మునుగోడు ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి డిమాండ్ చేశారు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర పునర్విభజన హామీలు నెరవేర్చకుండా వివక్ష కనబరుస్తూ తెలంగాణ కు రావాల్సినవి ఇవాల్సినవి ఇవ్వకుండా ప్రత్యేక హోదా కల్పించాలస్సినవి కనిపించకుండా దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌పై వరాల కుంభవృష్టి కురిపిస్తున్నారు. ఈ ఏడాది చివరలో గుజరాత్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో రాష్ట్రంపై వేలకోట్ల నిధులు కుమ్మరిస్తున్నారు. తెలంగాణ పట్ల వివక్ష కనబరుస్తూ తెలంగాణ ప్రజల పట్ల దుర్మార్గగంగా వ్యవహరిస్తుంటే రాష్ట్ర బీజేపీ నాయకులు ఎన్నికైన బీజేపీ ఎంపిలు చూస్తూ తెలంగాణ ప్రజలను మభ్యపెట్టాలని చూడడం అత్యంత దురదృష్ట కరం.

## సాహెబ్ నగర్ లో భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి వినతి: మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న



రంగారెడ్డి.. హస్తినాపురం వార్త మిర్రర్, అక్టోబర్ 11, బి.యన్ రెడ్డి నగర్ డివిజన్లోని సాహెబ్ నగర్ వడ్డెర బస్తీలోని భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికై ఎల్లప్పుడూ ముందుండే మన ప్రియతమ నాయకురాలు బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ఈరోజు బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ వడ్డెర బస్తీ లోని భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికై హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి జనరల్ మేనేజర్ సాహెబ్ నగర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. దీనికి జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించిన వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

మాడుగుల వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 11 : రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కొలుకులపల్లి గ్రామానికి చెందినటువంటి ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 36000/రూపాయల చెక్కును కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీద అందు కోవడంజరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిఆర్ఎస్ జిల్లా నాయకులు బట్టు ధర్మారెడ్డి టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బట్టు భూపతిరెడ్డి పండు పాలకూర జంగయ్య ఇంద్రకంటి గండయ్య లో కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు




## మైసిగండిలో తీవ్ర గాయాలతో జింక

### ఫారెస్ట్ అధికారులకు అప్పజెప్పిన జడ్పిటిసి దశరథ్ నాయక్, సర్పంచ్ తులసి రామ్ నాయక్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 11 : కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామ పంచాయతీ పరిధిలో అడవి జింక తీవ్ర గాయాలతో ప్రత్యక్షమైంది. గాయాలతో బాధపడుతున్న జింకను చూసి స్థానికులు సర్పంచ్ తులసి రామ్ నాయక్ కి సమాచారం అందించారు జింకను ప్రత్యక్షంగా చూసిన సర్పంచ్ వెంటనే ఆ సమాచారాన్ని జెడ్పిటిసి దశరథ్ నాయక్ కి అందించారు. దీంతో జడ్పిటిసి వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే మైసిగండి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు జింకకు తగిన చికిత్సను అందించారు. అనంతరం జడ్పిటిసి, సర్పంచ్ ఇద్దరు కలిసి ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు. రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, డైరెక్టర్ లాయక్ అలీ వినోద్ వార్డు సభ్యులు పత్తి శంకర్ నాయకులు సోమ్లా రాము తదితరులు పాల్గొన్నారు



## మునుగోడు నియోజకవర్గ ముదిరాజ్ లంతా తెరాస వైపే, అభివృద్ధి వైపే ముదిరాజులు ఉండాలి

**నారబోయిన రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో సమావేశమైన ముదిరాజ్ ప్రజాప్రతినిధులు**

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ బండా ప్రకాశ్ ముదిరాజ్**

మునుగోడు, వార్త మిర్రర్: మునుగోడు నియోజకవర్గం ముదిరాజ్ ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మునుగోడు నియోజకవర్గం లో 50 వేల జనాభా 35 వేల ఓటర్లు కలిగి ఉన్నారు.. పలు అభివృద్ధి పలాలు అందిస్తున్న తెరాస పార్టీకి, ముఖ్యమంత్రి కెసిఆర్ కి పూర్తి మద్దత్తు ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్ నారబోయిన రవి ముదిరాజ్.ముదిరాజ్ జాతి, ముదిరాజ్ ల ఐక్యత అభివృద్ధి కోసం త్వరలో భారీ మహా సభ ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు... ఈ కార్యక్రమంలో చండూర్ మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న జిల్లా అధ్యక్షులు వెలుగు రవి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు బోల్ల వెంకట్ ముదిరాజ్ నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# రామ్మూర్తి యాదవ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మాజీ శాసనసభ్యులు రామ్మూర్తి యాదవ్ మూడవ వర్ధంతి ని మిర్యాలగూడ పట్టణంలోని నాగార్జున నగర్ లో గల స్థానిక యాదవ సంఘం భవనంలో మంగళవారం యాదవ సంఘం, యాదవ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, ఉద్యోగుల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య లు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో యాదవులకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చి నాగార్జునసాగర్ నియోజకవర్గమే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఎంతోమంది బడుగు, బలహీన, గిరిజన, దళిత ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన వ్యక్తి అని ఎటువంటి భేషజాలకు పోకుండా నిరాడంబరంగా జీవించి ఎంతోమందికి ఆదర్శప్రాయులుగా ఉన్న వ్యక్తి రామ్మూర్తి యాదవ్ గారని అందుకే వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అరవ అశోక్ యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సరణాల వెంకయ్య యాదవ్, జిల్లా సహాధ్యక్షులు పసుల కాశి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కన్నబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, యాదవ సంఘం సీనియర్ నాయకులు, యాదవ సంఘం




మిర్యాలగూడ డివిజన్ బాధ్యులు చిమట ఎర్రయ్య, చేగొండి మురళి, యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు బచ్చనబోయిన మహేష్, గంగుల బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లని పుట్టనిద్దాం..

**బతకనిద్దాం..చదవనిద్దాం..ఎదగనిద్దాం**

**నేడు బాలికా దినోత్సవం**

**బాలికలందరికి జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు**

**ఇస్తిపేట గ్రామ సర్పంచ్ కొడారి సునీత రమేష్ యాదవ్**

మొగుళ్లపల్లి :వార్త మిర్రర్ : ఆడపిల్లకు సమాజంలో సమాన అవకాశాలు, సమాన వాటా కల్పించాలనే లక్ష్యంతో ఈ ఏడాది బాలికల దినోత్సవం జరుపుకుంటున్నందుకు ప్రతి ఒక్కరు ఆ లక్ష్య సాధనలో భాగమై బాలికల గొప్పతనాన్ని చాటాలని ఇస్తిపేట గ్రామ సర్పంచ్ కొడారి సునీత రమేష్ యాదవ్ పిలుపునిచ్చారు. బాలికల రక్షణకు, బాలికల భ్రూణ హత్యల నివారణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు, బాలికలకు అత్యంత ప్రాధాన్యమిస్తూ వారి సంక్షేమం, అభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం అయ్యే వరకు పనిచేయకుండా ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనివ్వాలనే గొప్ప సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల పాటు ప్రతి నెల 2000 రూపాయల చొప్పున ఇస్తోందని, బాలిక పుడితే ప్రత్యేకంగా మరో 1000 రూపాయలు అదనంగా కలిపి 13000 రూపాయలు ఇస్తుందన్నారు. బాలికల రక్షణ, అవసరం, వారి విద్యకు ఇవ్వాల్సిన ప్రాముఖ్యత కోసం ఎప్పటికప్పుడు టీవీలు, రేడియోలు, అవుట్ డోర్ మీడియా ద్వారా ప్రచారం కల్పిస్తూ, సైకిల్ ర్యాలీలు, బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తూ..గ్రామ సభలు, మండల స్థాయిలో మహిళా సభలు నిర్వహిస్తూ.. భ్రూణ హత్యల నివారణ, బాలికల రక్షణ, విద్యపై తల్లిదండ్రులను రాష్ట్ర ప్రభుత్వం చైతన్య పరుస్తుందన్నారు. నిరుపేద, అనాథ బాలికల జన్మదినోత్సవాలను నిర్వహిస్తూ..వారికి సమాజం పట్ల నమ్మకం కల్పించే చర్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్నారన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించడంలో భాగంగా పదో తరగతి, ఇంటర్ లో టాపర్స్ గా నిలిచిన బాలికలకు నగదు ప్రోత్సహకాన్ని అందిస్తూ..రాష్ట్ర ప్రభుత్వం బాలికలకు ఇస్తున్న ప్రాధాన్యత, వారి కోసం చేస్తున్న కార్యక్రమాల వల్ల రాష్ట్రంలో బాలురు, బాలికల నిష్పత్తిలో గణనీయమైన పెరుగుదల నమోదు అయిందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో ఆడపిల్లల రక్షణ,



సంక్షేమం, అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, వీరి పట్ల దాడులు చేసిన వారిపట్ల, అమానుషంగా వ్యవహరించిన వారిపట్ల కఠినంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# సమాజసేవలో నిరంతర శ్రామికుడు పిల్లుట్ల రఘు

**ఆయన సేవలు యువతకు స్ఫూర్తిదాయకం**

**కష్టాల్లో ఉన్నామంటే వెంటనే స్పందించే గుణం అభినందనీయం**

**వేపల మాదారంలో దాహం తీర్చడానికి బోర్లు వేయించి దాతృత్వాన్ని చాటుకున్న పిల్లుట్ల రఘు**

**జనస్వరంగా మారిన ఓజో ఫౌండేషన్.. కుక్కల వెంకన్న హుజూర్ నగర్ ఇంచార్జ్**



హుజూర్ నగర్ అక్టోబర్ 11 వార్త మిర్రర్ ప్రతినిధి : సమాజ సేవలో పిల్లుట్ల రఘు నిరంతర శ్రామికుడని హుజూర్ నగర్ ఇంచార్జ్ కుక్కల వెంకన్న అభివర్ణించారు. ఆయన సేవలు యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా, మేళ్లచెరువు మండలం ,వేపల మాదారం గ్రామంలోని 5%ఽ%6వ వార్డు ప్రజల అవసరాల నిమిత్తం మంగళవారం వారికి రెండు బోర్లను వేపించటం జరిగినది ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ఆదేశాల మేరకు,ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్చార్జ్ కుక్కల వెంకన్న వాటిని ఓపెన్ చేయడం జరిగినది వారు మాట్లాడుతూ ఈ వేపల మాదారం గ్రామంలో ఓజో ఫౌండేషన్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చెయ్యటం జరిగినది. 1,వినాయక విగ్రహాలు ఇవ్వడం గానీ, 2,అన్నదాన కార్యక్రమాలు చేయడం గానీ, 3,అమ్మవారి విగ్రహం ఇవ్వడం గానీ, 4,బతుకమ్మ గిఫ్టులు ఇవ్వడం గానీ, 5,కోలాటం మహిళలకు చీరలు ఇవ్వడం గానీ 6,పీర్లచావిడి నిర్మాణం గానీ, 7,వాలీబాల్ టోర్నమెంట్ కి ఆర్థిక సహాయం చెయ్యడం గానీ, 8,ఎంతో మంది చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక చేయూత నివ్వడం గానీ, 9,ఎస్సై ,కానిస్టేబుల్, కోచింగ్ ఇప్పించటం గాని, 10,కళాకారులను ప్రోత్సాహించటం గానీ, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్యక్రమాలు ఈ యొక్క గ్రామంలో చెయ్యటం జరిగినది ఈ గ్రామాన్ని కాదు యావత్తు హుజూర్ నగర్ నియోజకవర్గం మొత్త0 ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తు ముందుకు పోవడం జరుగుతుంది కాబట్టి మీ అందర్నీ ఒక్కటే వేడుకుంటున్నా మనకు సేవ చేసే రఘు లాంటి నాయకుడు కావాలి మనం సేవ చేసే నాయకుడు మనకు అవసరం లేదు గతంలో రఘు కరోనా టైంలో యావత్ హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని వైద్యశాలల్లో శానిటైజర్స్ మాస్కులు పంపిణీ చెయ్యటం జరిగినది, ఎంతో మందికి ఉచితంగా వైద్యం చేయించటం జరిగినది,రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేసే విధంగా యావత్తు హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలందరూ కూడా తోడుగా ఉండి ముందుకు నడిపించాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్ఛార్జ్ కుక్కల వెంకన్న,రజాక్, శంకర్, పెద్దగట్టు, రఫీ, వీరయ్య, వేణు, అశోక్,వెంకన్న,యల్లావుల శివశంకర్ యాదవ్,బోమ్మకంటి సైదులు, మహేందర్ రెడ్డి, సునీల్, వీర్ల అంజి,తదితరులు పాల్గొన్నారు

## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం: వేముల ప్రశాంత్‌రెడ్డి

చౌటుప్పల్ వార్త మిర్రర్ : చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఏ ఇతర రాష్ట్రంలో కూడా లేవని, దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు.2018 తర్వాత నియోజకవర్గంలో ఇలాంటి అభివృద్ధి పనులు జరగలేదని అన్నారు.దేశంలోనే వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమే అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించుకుందామని తెలిపారు. గ్రామంలోని సమస్యలపై గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది.గ్రామంలో రోడ్డు డ్రైనేజీ సమస్యలను ఎన్నికల తర్వాత పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ నుండి బీజేపీలోకి మారిన రాజగోపాల్ రెడ్డి ఏం సాధిస్తాడో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ కొండ హారిక, గ్రామ శాఖ అధ్యక్షులు సుర్కంటి శ్రీనివాస్



రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు పాక రఘు, సాయి శంకర్, యాదమ్మ, జహంగీర్, యువజన నాయకులు పాక రాములు నాయకులు బాలరాజు, జంగారెడ్డి, లింగస్వామి, గుడేటి నరసింహ, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హుజూర్ నగర్ అక్టోబర్ 11 వార్త మిర్రర్ ప్రతినిధి : యుపిఎస్ నెంబర్ 1. స్కూల్ బాల్య విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హుజూర్ నగర్ పట్టణం యుపిఎస్ నెంబర్ 1 స్కూలుకు చెందిన..1996/1997//బ్యాచ్ బాల్య ఫ్రెండ్స్ అందరం కలిసి ఆత్మీయ సమ్మేళనంగా కలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు తదనంతరం ఇంకా మిగిలిన విద్యార్థులను కూడా కలుపుకొని ఇకనుంచి మా బ్యాచ్ లో ఏ కుటుంబానికి ఏ ఆపద వచ్చిన ఐక్యంగా అందరం కలిసికట్టుగా ఆదుకోవాలని నిర్ణయం తీసుకొని ఒక కమిటీని ఫామ్ చేయడం జరిగింది. అధ్యక్షుడిగా జడ అంజి యాదవ్. కోశాధికారిగా షేక్ నాగుల్ మీరా. గౌరవ అధ్యక్షుడిగా కోలపుడి యోహాన్.. గౌరవ సలహాదారుడుగా. పిడమర్తి ఇంద్రబాబు.. ప్రధాన కార్యదర్శిగా కోలపుడి కళ్యాణ్. సిగ సత్యనారాయణ. ఉపాధ్యక్షుడిగా అమరబోయిన శ్రీనివాస్. బండి నాగేశ్వరరావు. మిగతా అందర్నీ గౌరవ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొని ఈ కమిటీ తీర్మానంగా ప్రతి నెల బాల్య స్నేహితులందరం కొంత సహాయాన్ని జమ చేసుకొని. ఎవరి కుటుంబంలో ఎటువంటి సమస్యలు ఆపదలు వచ్చిన ఆర్థికంగా ఆదుకోవాలని కలిసికట్టుగా ఉండాలని ముఖ్య ఉద్దేశం.. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు. పిడమర్తి ఇంద్రబాబు



కోల్లపూడి యోహాన్ జడ అంజి యాదవ్ షేక్ నాగుల్ మీరా శిగ సత్యనారాయణ కోల్లపూడి కళ్యాణ్ బండి నాగేశ్వరరావు అమరబోయిన శ్రీనివాస్ మామిడి అశోక్ కుమార్ శేషు ఫోటోగ్రాఫర్ ఉండేటి రవి కుంభం ఎంకన్న కోల్లపూడి రాజశేఖర్ నక్క సైదులు కస్తాల సైదులు బత్తిని నాగరాజు కస్తాల శరత్ బాబు అందరం కలిసి ఆత్మీయంగా కలుసుకోవడం జరిగింది

# కూసుకుంట్ల సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



చౌటుప్పల్ వార్త మిర్రర్: మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే,టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 150 మంది కాంగ్రెస్,బీజేపీ కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వారికి సాదరంగా స్వాగతం పలికి ,పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో దేశంలోనే తెలంగాణ అభివృద్ధి పథంలోమొదటి స్థానంలో దూసుకుపోతుందన్నారు.మునుగొడును అభివృద్ధి పథంలో నడపడానికి మరొక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు.భారీ మెజారిటీతో తనను గెలిపించి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునే అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లగిరి గ్రామ శాఖ అధ్యక్షులు రిక్కల బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ రిక్కల ఇందిరా సత్తి రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రెక్కల భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రాంరెడ్డి, ఉపసర్పంచ్ సాయిరెడ్డి బుచ్చి రెడ్డి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొత్త పర్వతాలు, కందక పద్మారెడ్డి, నర్సిరెడ్డి, ఇబ్రహీం, లక్ష్మయ్య, లక్ష్మిబాయి, కొత్త శ్రీశైలం, సురేష్, రామ్ రెడ్డి, నాగరాజు రెడ్డి, కొత్త శివ, కందికట్ల యాదిరెడ్డి, వరకాంతం శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సంపత్, మాధవ్ రెడ్డి, నరసింహ, లింగస్వామి, పద్మ, రమేష్, సురేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం పోయినా భాజాపాను వీడేది లేదు: చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి

చౌటుప్పల్, వార్త మిర్రర్: తన ప్రాణం ఉన్నంత వరకు బిజెపి పార్టీని వీడేది లేదని స్పష్టం చేశారు చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి. తనపై ఒక దినపత్రికలో వచ్చిన కథనంపై స్పందించిన వెంకటరెడ్డి చౌటుప్పల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను ఐదు కోట్లకు అమ్ముడుపోయి తిరిగి టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ప్రచురితమైన వార్త పూర్తిగా అవాస్తవమని తెలిపారు. చండూరు జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం తిరిగి టిఆర్ఎస్ గూటికి చేరిన విధంగానే తాను కూడా ఐదు కోట్ల రూపాయలకు అమ్ముడుపోయి తిరిగి టీఆర్ఎస్ పార్టీలో చేరుతానని ఒక పత్రికలో ప్రచురితమైన వార్త పూర్తిగా అవాస్తవమని తెలిపారు. తాను చౌటుప్పల్ మండలంలో టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని అయినప్పటికీ తనపై కక్ష సాధింపు చర్యలతో ఐదు నిరాధారమైన కేసులను బనాయించి మంత్రి ఇబ్బందులకు గురిచేయడం జరిగిందని, అలాంటి టీఆర్ఎస్ పార్టీలో మళ్లీ తన ప్రాణం ఉన్నంత వరకు చేరేది లేదని తేల్చి చెప్పారు. మునుగోడు ఉపఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసి చౌటుప్పల్ మండలంలో భారీ మెజార్టీతో గెలిపించుకుంటానని తెలియజేయడం జరిగింది.



# హాస్పిటల్ కార్మికులకు జీతాలు పెంచాలి: పల్లా దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి



దేవరకొండ అక్టోబర్ 11 వార్త మిర్రర్ : ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డు లకు జీతాలను వెంటనే పెంచాలని ఏఐటియుసి మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాల పెంచాలని డిమాండ్ చేశారు. జీవో 60 ప్రకారం 15600 వేతనం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పెరిగిన వేతనాల జీవో అమలు చేయకుండ అధికారులు కాంట్రాక్టర్లు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. కొత్త టెండర్ల ప్రకారం వెంటనే అగ్రిమెంట్ చేసుకుని జివో ప్రకార వేతనాలు ఇచ్చే విధంగా కాంట్రాక్టర్ను ఆదేశించాలని దేవేందర్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో అతి తక్కువ జీతాలతో హాస్పిటల్ కార్మికులు పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .కరోనాలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన హాస్పిటల్ కార్మికులకు ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సాహక నగదు ఇవ్వలేదని ఆరోపించారు. కార్మికులకు కూడా ప్రభుత్వ 50 లక్షల ప్రమాద.బీమా సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. సమావేశానంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నియోజవర్గ కార్యదర్శి నూనె రామస్వామి ఆర్గనైజింగ్ కార్యదర్శి జులూరు వెంకట్రాములు, మండల కార్యదర్శి ఆలమోనీ మల్లయ్య, మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి ఆంజనేయులు రమావత్ శంకర్, చందు,లచ్చిరాం,రామేశ్వరమ్మ బద్రమ్మ,తారమ్మ, ప్రణయ్,అరుణ,శాంతీ, పద్మ,జయమ్మ,లింగమ్మ, రాణి,సునీత,సుజాత, తదితరులు పాల్గొన్నారు హాస్పిటల్ కమిటీ అధ్యక్షులుగా గొల్లురి అంజనేయులు ఉపాధ్యక్షులుగా రమావత్ శంకర్, బుడిగపాక సుజాత, ప్రధాన కార్యదర్శి రామేశ్వరమ్మ,, సహాయ కార్యదర్శి గా రమావాత్ లచ్చిరామ్,రాణి,జానకి,కోశాధికారి గా ప్రణయ్ లను ఎన్నుకోవడం జరిగింది.

# గౌడ బంధువుల ఆత్మీయ సమ్మేలనాన్ని విజయవంతం చేయాలి: స్వామిగౌడ్

చౌటుప్పల్ వార్త మిర్రర్: మునుగోడు నియోజకవర్గంలో ఉప ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మంగళవారం చౌటుప్పల పట్టణ కేంద్రంలోని పి.బి గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ గౌడ కుల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మండలి చైర్మన్ కనకమామిడి స్వామి గౌడ్ మరియు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ఏడు మండలాలు, రెండు మున్సిపాలిటీ కేంద్రాలలో గౌడ బంధువుల ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని, తదనంతరం మునుగోడు గౌడ గర్జన పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించి, భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు యెండల లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ గౌడ్, భువనగిరి పార్లమెంటు కన్వీనర్ బంధారపు లింగస్వామి గౌడ్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ పంజాల శ్రవణ్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు దూడల బిక్షం గౌడ్, ఓబీసీ మోర్చా గీత సెల్ రాష్ట్ర కన్వీనర్ గుండ్ల ఆంజనేయులు గౌడ్, జగన్ గౌడ్, కిరణ్ గౌడ్, కృష్ణ గౌడ్ మరియు స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు ఫర్నిచర్ విలువైన వస్తువులు అపహరణ



కొండమల్లేపల్లి అక్టోబర్ 11 వార్త మిర్రర్ : కొండమల్లేపల్లి ఉన్నత పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు పాఠశాలలో ఉన్న విలువైన వస్తువులను ఫర్నిచరును ఎత్తుకెళ్లడం జరిగింది. ఎత్తుకెళ్లడమే కాకుండా పాఠశాలలో ఉన్నటువంటి ఇతర వస్తువులను ధ్వంసం చేయడం జరిగింది. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయి.ఈ పాఠశాలలో ఫర్నిచర్, విలువైన వస్తువులను దాతల కారణంగా సమకూర్చబడినవి.ఇవన్నీ కూడా హెడ్మాస్టర్ పాఠశాల నిర్వహణ పరంగా విఫలం కావడం కారణంగానే జరిగాయి.గతంలో ఎప్పుడు కూడా ఈ పాఠశాలలో ఈ రకమైన సంఘటనలు జరగలేదు.హెడ్మాస్టర్ సత్యనారాయణకు పాఠశాల పరిసర నివాస యువకులతో సమన్వయం లేకపోవడం కారణంగానే ఈ రకమైన సంఘటనలు జరుగుతూ ఉన్నాయి అని భావించడం జరుగుతున్నది. హెడ్మాస్టర్ పాఠశాల నిర్వహణ విషయంలో విఫలమయ్యారనీ అందుకే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. కనుక వీటిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోని కోరారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్త అఖిల్,కొండమల్లేపల్లి నగర కార్యదర్శి పెరిగేటి ఆకాష్ పాల్గొన్నారు.

# ఆడపిల్లని పుట్టనిద్దాం మరో సృష్టికి జీవం పోదాం




## అంతర్జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 11 : కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలకు అమ్మలకు అక్కలకు చెల్లెళ్లకు అంతర్జాతీయ బాలికల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు మహిళలకు ప్రత్యేక స్థానం వుంటుంది.నవమాసాలు మోసి కని పెంచే అమ్మలా,ధనంలో లక్ష్మిదేవిలా,చదువుల తల్లి సరస్వతిగా,ధైర్యానికి దుర్గాదేవిలా,ఆకలి తీర్చే అన్నపూర్ణాదేవిగా చివరకు మనం చనిపోయిన తర్వాత కూడా అందరినీ సమానంగా తనలో దాచుకొనే భూమాతగా ఇలా ప్రతి అడుగడుగునా మహిళకు ప్రాధాన్యత వుంటుంది నేటి ఆడపిల్లలే రేపు మహిళలు అలాంటి ఆడపిల్లలను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, ఎదగనిద్దాం, చదువనిద్దాం రేపటి సమాజంలో ఉన్నతమైన స్థానాలలో వుండనిద్దాం ఆడ మగ అనే అసమానతలను తొలగిద్దాం ఇంత ఆధునిక సమాజంలో కూడా ఇంకా కొంత వివక్షతకు గురవుతూనే వున్నాము ఈరోజు ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందంజలో వున్నారు వారికి మనం చేయగలిగింది కాస్తంత ధైర్యాన్ని ఇచ్చి చేయూతను అందించగలిగితే చాలు ఎంత ఆధునికత వచ్చినా గర్భం లేకుండా బిడ్డకు జన్మనివ్వలేము కదా ఈరోజు భ్రూణహత్యలతో ఆడపిల్లలను వద్దనుకుంటే రేపటి సమాజం అమ్మ లేని అనాధ అవుతుంది కాబట్టి ఆడపిల్లలను పుట్టనిద్దాం రేపటి తరంవారికి బంగారు బాటలు వేద్దాం

# బాలికలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

## రేపటి తరానికి అమ్మ కావాలంటే నేటి ఆడపిల్లలను కాపాడుకోవాలి

## మాజీ మంత్రివర్యులు కొండా సురేఖ



మొగుళ్లపల్లి : వార్త మిర్రర్ : బాలికలు ప్రశ్నించేతత్వం అలవర్చుకోవడం వలన సమాజంలోని సామాజిక రుగ్మతలను రూపుమాపవచ్చునిమాజీ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె విలేకరులతో మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ అని..ఆ అమ్మ రేపటి తరానికి కావాలంటే నేటి ఆడపిల్లలను కాపాడుకోవాలన్నారు. నిత్యం చిన్నారులపై జరుగుతున్న లైంగిక వేదింపులు, అత్యాచారాలపై రాణి రుద్రమదేవిలా పోరాటాలు చేయాలని సురేఖ అన్నారు. ఈ రోజుల్లో బాలికలు అసమానతలు, అవమానాలు, శారీరిక, మానసిక వివక్షతకు గురవుతున్నారని, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులపై ఝూన్సీ లక్ష్మీబాయిలా ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు.

# అంతర్జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 11 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలం అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ మాట్లాడుతూ బాలికల పట్ల వివక్షతను హింసను బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించే ఒదుకు ఈ బాలికల దినోత్సవ ప్రాముఖ్యతని అన్నారు అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ అనగారిన బాలికల హక్కుల తరఫున గొంతు కావాలన్నదే మా యొక్క ఉద్దేశం బాలికల ఆరోగ్యం విద్యా సమాన అవకాశాలు లింగ ఆధారిత వివక్ష బాలికలపై హింస లేని సమాజం నిర్మాణం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని విజ్ఞప్తి చేశారు ఇది మన సమ హక్కులు మన భవిష్యత్తు బాలికలు తమ లక్ష్యాలను చేరుకోవడానికి దృష్టి సాదించాలని అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ పేర్కొన్నారు




# పెన్షనర్స్ సంఘానికి వీల్ చైర్స్ బహుకరణ

దేవరకొండ అక్టోబర్ 11 వార్త మిర్రర్ : దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి దేవరకొండ పట్టణానికి చెందిన కీ.శే.టి. రాఘవాచారి రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జ్ఞాపకార్థం వారి సతీమణి, కుటుంబ సభ్యులు 15,000/ రూపాయల విలువ గలిగిన మూడు కంప్యూటర్ వీల్ చైర్స్ ను అధ్యక్ష కార్యదర్శి తాడిశెట్టి నర్సింహా,అంకం చంద్రమౌళి సమక్షంలో వారికి అందజేశారు. ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగునూరు లింగయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, కార్యవర్గం సభ్యులు జంపాల యాదగిరి, ఆసం పాండరయ్య పాల్గొన్నారు.



# ముదిరాజుల ఆత్మీయ సమ్మేళన సభ

మునుగోడు.. వార్త మిర్రర్: మునుగోడు నియోజకవర్గం ముదిరాజ్ ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం లో 50 వేల జనాభా మరియు 35 వేల ఓటర్లు కలిగి ఉన్నారు.పలు అభివృద్ధి ఫలాలు అందిస్తున్న తెరాస పార్టీకి పూర్తి మద్దత్తు బండ ప్రకాష్ ముదిరాజ్ మరియు నారబోయిన రవి ముదిరాజ్ సమక్షంలో ప్రకటించారు.ముదిరాజ్ జాతి, ముదిరాజ్ ల ఐక్యత అభివృద్ధి కోసం త్వరలో భారీ మహా సభ ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూర్ మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, జిల్లా అధ్యక్షులు వెలుగు రవి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు బోళ్ల వెంకట్ ముదిరాజ్, నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ముదిరాజ్ లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారి దిష్టిబొమ్మ దగ్ధం

చండూర్ అక్టోబర్ 11 వార్త మిర్రర్ : యూవజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం నాడు రాత్రి చండూర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై గుర్తు తెలియని దుండగులు చేసిన దాడిని ఖండిస్తూ మంగళవారం నాడు చండూర్ మండలకేంద్రలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.అనంతరం రాష్ట్ర యూవజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ సేన రెడ్డి మాట్లాడుతూ దుండగులను 24 గంటలో పట్టుకొని దుండగుల్ని శిక్షించాలని లేనిచో ఎస్పీ కార్యాలయం ముందు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు అదేవిధంగా మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న జన ఆదరణ చూసి ఓర్వలేక దుండగులు ఇది పిరికిపంద చర్యగా అభివర్ణించారూ నేడు చండూరుకు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పర్యటిస్తున్న సందర్భంగా ఈ చర్యలకు పాల్పడటం విడ్డూరంగా ఉందన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా పాల్వాయి స్రవంతి గెలుపును ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ముదిరాజ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజ రమేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మల్ రెడ్డి రామ్ రెడ్డి , రమేష్ రెడ్డి , నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ ,మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రాజేష్ కన్న, యూవజన కాంగ్రెస్ నేతలు శశిధర్ రెడ్డి, పెద్దిశెట్టి మహేందర్, హరి నాయక్,రమేష్ నాయక్,శ్రీనివాస్ యాదవ్, ఎం ఎస్ యు ఐ నాయకులు నేనవత్ కుమార్ నాయక్,ఖదీర్, తదితరులు పాల్గొన్నారు

# ములాయంకు భారతరత్న అవార్డు ఇవ్వాలి



### సంతాప సభలో యాదవ సంఘాల నేతలు

హైదరాబాద్, వార్త మిర్రర్ : యాదవ ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన ములయాం సింగ్ యాదవ్ సంతాప సభ లో పాల్గొన్న యాదవ ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర యాదవ మహాసభ అధ్యక్షుడు, ఐక్య వేదిక కన్వీనర్ యల్లావుల చక్రధర్ యాదవ్ సభకు అధ్యక్షత వహించారు. సమాచార హక్కు చట్టం మాజీ చీఫ్ కమీషనర్ డా. వర్రె వెంకటేశ్వర్లు యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యం. బి. కృష్ణ యాదవ్, యాదవ మహిళా ఫ్రంట్ చైర్మన్ బొంతు శ్రీదేవి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ విద్యావంతుల అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్, యాదవ హక్కుల జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్, అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిట్టబోయిన నంద కిషోర్ యాదవ్, బైకన్ బిక్షపతి యాదవ్, జంగిటి ప్రవీణ్ యాదవ్, ఎలిగేల మహేష్ యాదవ్ నాగుల శ్రీనివాస్ యాదవ్, ఉడతా రవి యాదవ్, వీరమల్లు యాదవ్, మారమోని శ్రీశైలం యాదవ్, పి. నరసింహ యాదవ్,తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు యాదవ నాయకులు ముక్తకంఠంతో శ్రీ ములయాం సింగ్ యాదవ్ విగ్రహం పార్లమెంట్ భవనం లో పెట్టాలని, భారత రత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# రాజకీయ పార్టీలు అగ్రవర్ణాల సొత్తా

**అగ్రవర్ణ రాజకీయ పార్టీలను బహిష్కరిస్తున్నాం**

**ఓట్లు మావి సీట్లు మావే మునుగోడు ఏన్నికల బరిలో తెలంగాణ మాల మానాడు అభ్యర్థి**

**తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పసుల రామ్మూర్తి**



మునుగోడు, వార్త మిర్రర్: తెలంగాణ మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశం మునుగోడు నియోజకవర్గ కేంద్రం సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రేకల సైదులు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పసుల రామ్మూర్తి హాజరై మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పార్టీలు అగ్రవర్ణాల కోసమే పనిచేస్తున్నాయని మండిపడ్డారు 119 నియోజకవర్గాలకు ఎస్సీ నియోజకవర్గ ప్రకారం మాత్రమే టికెట్లు ఇచ్చి చేతుల దులుపుకుంటున్నారని అన్నారు రెడ్డి,వెలమల జనాభా శాతం ప్రకారం రాష్ట్రంలో ఐదుగురు చొప్పున ఎమ్మెల్యే స్థానాలు ఉండాలి కానీ వారే 90% వారు ఉండటం అగ్రవర్ణాల కుట్రగా భావించాలని అన్నారు .అగ్రవర్ణాల ఓట్లు మునుగోడులో 5000 ఉంటే, రెండు లక్షల ఇరవై వేల చిల్లర ఓట్లు రెడ్డి కులానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు పని చేయాల అని అన్నారు. అగ్రవర్ణ పార్టీ లు ఎస్ సి ఎస్ టి బి సి మైనార్టీలు టికెట్లు ఈయనందుకు నిలదీయాలని మండిపడ్డారు దళితులకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వనందుకు బిజెపి టీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను బహిష్కరిస్తున్నామని అన్నారు ఓట్లు మావి సీట్లు మావే అగ్రవర్ణాల్లారా అని బిజెపి కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలో నాయకులను హెచ్చరించారు మునుగోడు నియోజకవర్గంలో తెలంగాణ మాల మహానాడు నుండి అభ్యర్థిని బరిలో నిలుపుతున్నామన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని గెలుపు దిశగా ఉద్యమిస్తామన్నారు. రాష్ట్ర కార్యదర్శి తెలుగమల్ల యాదగిరి మరియు నల్గొండ జిల్లా అధ్యక్షులు కట్ట సైదులు సూర్యాపేట మహిళా అధ్యక్షురాలు పిండిగ అమృతమ్మ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఉసిల్ల దయాకర్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లకమల్ల సుధాకర్ మరియు ఇట్టి కార్యక్రమానికి మునుగోడు నియోజక వర్గం అధ్యక్షులు పెరుమల ప్రమోద్ కుమార్, మునుగోడు మండల అధ్యక్షులు బెల్లం బాలశివరాజు, ఉపాధ్యక్షులు చింతపల్లి సాగర్ ప్రధాన కార్యదర్శి గోలి ప్రవీణ్ సహాయ కార్యదర్శి గోలి అనిల్ కుమార్,ప్రచార కార్యదర్శి వాల్కి కోటేష్,కమిటీ సభ్యులు గాదరి దశరథ గాలి సాయి చందు, చింతపల్లి వంశీ గోలీ భాను ప్రకాష్, ముచ్చ పోతుల పవన్ గాలి రాజేష్ బెల్లం నవీన్ ప్రసాద్ గోలి జీవన్ కుమార్ వెంకటేష్ కట్ట బొల్లు సునీల్ కుమార్ మురళి అద్దంకి వెంకన్న పాల్గొన్నారు

# పాల్వాయి ప్రజాధారణ చూసి ఓర్వలేని బిజెపి, టీఆర్ఎస్

సంస్థానానారాయణపురం,వార్త మిర్రర్ : పాల్వాయి ప్రజాధారణ చూసి ఓర్వలేని బీజేపీ. టిఆర్ఎస్ లు అధికార అహంతో తోడు దొంగలా అంగట్లో సరుకులను కొన్నట్టు ప్రజా ప్రతి నిధులను కొనుగోలు చేస్తున్నారని కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి అన్నారు. మండలంలోని వావిలపల్లి,కొత్తగూడెం,బోటి మీది తండా, మర్రి బాయ్ తండా,గోగులోన్ భాయ్, పొర్లకుంట పలు గిరిజన తండాలను మంగళవారం ఆమె పర్యటించి.గడపగడపు వెళ్లి కాంగ్రెస్ కి ఓటు వేయాలని కోరారు.మహిళలకు గాజులు పంపిణీ చేసి ఆదరించాలని అన్నారు.అనంతరం జరిగిన సమావేశాలలో ఆమె మాట్లాడారు తన తండ్రి దిగవంగత పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ఈ ప్రాంతంలో రోడ్లు, కరెంటు, నిరుపేదలకు ఇండ్లు, అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు.బిజెపి అభ్యర్థి కాంట్రాక్టుల కోసం ఇప్పటికే ఒకసారి మునుగోడు ప్రజలకు మోసం చేశారని మళ్లీ మీ ముందుకు ఓట్లు అడగడానికి వస్తున్నాడు అప్రమత్తంగా ఉండి మోసం చేసి ఓడించాలని అన్నారు.రాజకీయంగా ఎదుర్కోలేక దుర్మార్గాలకు పాల్పడుతు న్నారని విమర్శించారు. మండల ఇంచార్జ్ గంద్ర సత్యనారాయణ,చల్లమల్ల కృష్ణ రెడ్డి,నరసింహ రెడ్డి,గడ్డం మురళీధర్ రెడ్డి, మందుగుల బాలకృష్ణ,వంకుడొతు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనులకు న్యాయం చేయని బీజేపీకి ఓటేందుకేయాలి

**ఆల్ ఇండియా తెలంగాణ బంజారా సంఘం**

**ట్రై కార్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్..**



సంస్థాన నారాయణపురం.వార్త మిర్రర్ : గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేంద్రానికి బిల్లు పంపిస్తే భాజపా ప్రభుత్వం ఆమోదించకుండా లంబాడి జాతికి ద్రోహం చేస్తుందని అలాంటి బీజేపీ కి ఓటు అడిగే హక్కు లేదని తెలంగాణ రాష్ట్ర ఆల్ ఇండియా బంజరా సేవా సంఘం అధ్యక్షులు ఇస్లావత్ రామ్ చందర్ నాయక్, జాతీయ ఉపాధ్యక్షుడు రమణానాయకులు ఆరోపించారు.మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని పలు గిరిజన తండాలలో వారు ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు.తండాలకు ఎన్నికల ప్రచారానికి వచ్చే భాజపా నాయకులను రిజర్వేషన్ పై స్పష్టత ఇవ్వకుంటే నిలదీయాలనీ గిరిజన సోదరులకు పిలుపునిచ్చారు.లంబాడి ఎస్టీ జాబితాను తొలగించాలని సూచిస్తున్న బాజపా ఎంపీ సోయంబాబురావు ప్రకటనను తీవ్రంగా ఖండించారు.బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బాపూరావును పార్టీ నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. 6 శాతం నుండి 10 శాతం వరకు రిజర్వేషన్లు పెంచి గిరిజన జాతి సంక్షేమం కోసం ఆలోచించిన ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో ఎస్టీ రిజర్వేషన్ కాపాడు కోవాలంటే తెరాసను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.గిరిజన యువత డబ్బు ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న టిఆర్ఎస్ ని గెలిపించాలని కోరారు.మునుగోడులో ఉనికి కూడా లేని భాజపాను గిరిజన యువత స్వాగతిస్తే అది మన గిరిజన జాతికే పెను ప్రమాదం అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ బాలికల దినోత్సవం




వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 11 : కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామం లో (kgbv) స్కూల్ లో జిల్లా మహిళ శిశు సక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వచించటం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా అధికారి రజిత మాట్లాడుతూ పిల్లలందరికీ బాలల కు సంబందించిన హక్కులపై అవగాహన కల్పించిన తరువాత యువర్ టైం యువర్ ఫ్యూచర్ అనే అంశం పై చెప్పటం జరిగింది తరువాత 0-18 సంవత్సరాలలోపు బాలికలకు ఎలాంటి సమస్యలు ఉన్న అనగా బాల్య వివాహాలు చేయవద్దని,అమ్మాయిలకు 18 సం"నిండిన తర్వాతనే వివాహం చేయాలని ఒకవేళ 18 సం"లు నిండక ముందు వివాహం చేసి నట్లయితే శారీరక సమస్యలు ఉంటాయని,అదే విధంగా మాతా శిశు మరణాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అని,అదే విధంగా అమ్మాయిల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యత యుతంగా మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని,అదే విధంగా అమ్మాయిలపై లైంగిక అగాయిత్యలు ఎక్కువగా జరుగుతున్నందున ప్రతి ఒక్కరూ జాగ్రతగా ఉండాలని సూచించడం జరిగింది.అలాగే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి చెప్పటం జరిగింది.పిల్లలపై పని చేస్తున్న చట్టాలు పోక్సో చట్టం-2012 మరియు జే జే చట్టం-2015 మరియు బాల్య వివాహా నేసేద చట్టం -2006 వాటిపై అవగాహన కల్పించారు.అదే విధంగా పాఠశాలలు మరియు కళాశాలలకు వెళ్ళే విద్యార్థినిలను ఎవరైనా వేదించినట్లైతే చైల్డ్ లైన్ 1098 నంబర్ కు పిర్యాదు చేయవచ్చు అని ఈ నంబర్ జాతీయ స్థాయిలో 24 గంటలు పని చేస్తుందని కూడా వారికి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం అనంతరం పిల్లలకు డ్రాయింగ్ పోటీలు నిర్వచించటం జరిగింది.ఈ పోటీల గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది అలాగే అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఈ రోజు నిర్వచించటం జరుగుతుంది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వానతడుపుల. అంజయ్య ఐసీడీస్ సూపెర్వైజర్ షేమిము మేడం స్కూల్ (%ంశీ% ) మేడం సుమలత అలాగే వారి బృందం అలాగే అంగన్వాడీ టీచర్స్ సంధ్యారాణి, విజయబారతి మంజుల, చంద్రకళ, గంగజాల, రాధ .పిల్లలు పాల్గొన్నారు.



## అద్దె మనుషులను పిలిపించుకొని నామినేషన్ వేసిన బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి

**టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ జడ్పిటిసి బొల్ల శివశంకర్ ఎద్దేవా**

రంగారెడ్డి అర్బన్. వార్త మిర్రర్ 11అక్టోబర్ అద్దె మనుషులను పిలిపించుకొని మనిషికి 500 చొప్పున, పెట్రోల్ కు 100 రూపాయల చొప్పున ఇచ్చి నామినేషన్ వేసిన రాజగోపాల్ రెడ్డి, నేతన్న గీతన్నలతో రాజకీయ రంగ ప్రవేశం చేసి ఈరోజు జీఎస్టీ పేరుతో నేతన్నలకు ఉరితాడుగా మారింది దీనికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి అని బొల్ల శివశంకర్ తెలిపారు. బీసీలు కర్రు కాల్చి వాత పెట్టే రోజు దగ్గరలోనే ఉన్నది అని అన్నారు



## మంత్రి ఆదేశాలతో మునుగోడు ప్రచారంలో ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షులు...పెండ్యాల నాగేష్

రంగారెడ్డి.. హస్తినాపురం వార్త మిర్రర్ : అక్టోబర్ 11 మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు రామకృష్ణ పురం డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నాగేష్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మండలం పసునుర్ గ్రామానికి రామకృష్ణ పురం డివిజన్ నాయకులతో కలిసి ప్రచారంలో భాగంగా మాట్లాడుతు కే సీ ర్ చేపట్టిన అభిరుది కార్యక్రమాలే టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయానికి దోహదపడతాయని అన్నారు.



## దేశానికి రైతే రాజుగా చూడాలని కేసీఆర్ లక్ష్యం

**15న జరిగే రైతు అవగాహన సదస్సుకు తరలిరండి..**

**వ్యవసాయ సహకార సంఘం జిల్లా అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : దేశానికి రైతుని రాజుగా చూడాలని కేసీఆర్ లక్ష్యంగా రైతుల కోసం అవగాహన సదస్సును ఈ నెల 15న ఇబ్రహీంపట్నంలో నిర్వహించనున్నట్లు ఉమ్మడి జిల్లా నుంచి రైతులు, పీఏసీఎస్ చైర్మన్లు,డైరెక్టర్లు తరలి రావాలని.వ్యవసాయ సహకార సంఘం జిల్లా అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈ సదస్సును రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ రవీందర్రావు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేటీఆర్, మంత్రులు నిరంజన్ రెడ్డి, జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి లు హాజరై నాబార్డు ద్వారా వచ్చే రుణాల సద్వినియోగంపై రైతులు వివరించనున్నట్టు పేర్కొన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా దీర్ఘకాలిక రుణాలు, పంటల రుణాలతో పాటు విద్యా రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతుల బిడ్డలకు విదేశాలలో ఉన్నత చదువుల కోసం రూ. 5 లక్షల వరకు విద్యా రుణాలు అందిస్తున్నట్టు తెలిపారు. సీఎం కేసీఆర్ రైతు బాంధవుడని తెలిపారు.రైతు సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ జక్కిడి జంగారెడ్డి,కత్తుల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో పున్నమి పూజ

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 11 : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి ఆలయంలో పున్నమి పూజ నిర్వహించారు. సోమవారం రాత్రి 7 గంటల నుండి ప్రముఖ పురోహితులు పాలేపు రాము శర్మ వేద మంత్రాలతో, జ్యోతి ప్రజ్వలన చేయించి, అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నవరాత్రి ఉత్సవాలు ముగిసిన తర్వాత సర్వ కుల ఆత్మీయ సమ్మేళనం అనే కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా నవరాత్రి ఉత్సవాలకు సహకరించిన వారిని, దాతలను అమ్మవారి సమక్షంలో శాలువా, మెమొంటో తో సత్కరించారు. అనంతరం పాత్రికేయులకు శాలువాలతో, మెమొంటోలతో వారిని సన్మానించారు. భక్తి శ్రద్ధలతో వచ్చిన భక్తులకు అమ్మవారి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు గంద్ర లింగయ్య, కార్యదర్శి చింతకింది సత్యనారాయణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038